జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 5 జూలై 2025 పేజీలు : 10



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తాచాటాలి




# దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తాం




## ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ

# దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాది గారి పిలుపుమేరకు స్థానిక కోదాడ పట్టణంలో ఈరోజు 04-07-2025 నాడు ఎం ఆర్ .పి.ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల కోదాడ మండల సమావేశం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిది ఏపూరి రాజు మాదిగలు విశిష్ట అతిదులుగా..

# విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్న ఆల్ఫా

**స్కూల్ ముందు పిల్లల తల్లిదండ్రులు ధర్నా**

**నిబంధన మేరకే నడుచుకుంటున్న...**

**92లక్షల రూపాయలు ఫీజు బకాయి ఉంది.**



నల్లగొండ జిల్లా కేంద్రం లోని ఆల్ఫా పబ్లిక్ స్కూల్ లో బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద బుక్స్ కూడా ఇవ్వకుండా దళిత విగ్రహాలను వేరుగా కూర్చోబెడుతున్నది అని పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహానికి లోనయ్యారు. పిల్లలను చులకనగా చూస్తూ వారిని వేరు గదుల్లో కూర్చోబెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు కె వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. నల్గొండ కేంద్రంలో శుక్రవారం ఆయన ఆల్ఫా స్కూల్ ముందు పేరెంట్స్ తో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. నల్లగొండలో ఫెస్టివల్ స్కీం కింద సుమారు 162 మంది విద్యార్థులు 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు గడిచిన మూడు సంవత్సరాలలో ఎంపిక అయ్యారు. అకస్మాత్తుగా జిల్లా కేంద్రంలోఅవమానవీయ సంఘటన చోటు చేసుకుంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తాచాటాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**రామన్నపేట జులై 4 (ప్రజా జ్యోతి)** రామన్నపేట రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ప్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడా రు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని, ఉద్యమించే కామ్యూనిస్టులను ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తే ప్రజల పక్షాన నిలబడతారన్నారు. కులం, మతం, డబ్బు ప్రలోబాలకు లొంగి ఐదు సంవత్సరాల భవితవ్యాన్ని తాకట్టు పెట్టొద్దన్నారు. మండలంలో గతంలో ప్రజాప్రతినిధులుగా గెలుపొంది అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేశామని, ప్రజలు సిపిఐ పార్టీపై నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషనకార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని కోరారు. మండలంలో చిన్న నీటి వనరులైన ధర్మారెడ్డి పల్లి, బూనదిగానికాల్వలు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ్మ, సహాయ కార్యదర్శి కళ్లెం రామ్ చందర్, యాదగిరి, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతు, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, కడమంచి జగన్నాథం, ఉట్కూరు కృష్ణ, సిహెచ్ మల్లేశం, సల్ల సీతారాములు, మల్లయ్య, మీసం గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యకు నివాళులు



**చిట్యాల జూలై 04(ప్రజా జ్యోతి)బీ** దొడ్డి కొమురయ్య మరణం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు.భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం జరిపిన మహత్తర పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.నిజాం రజాకార్ల అండదండలతో భూస్వాములు, దొరలు,జాగీరుదారుల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని నేడు కొంత మంది మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, గుడిసె లక్ష్మినారాయణ, రుద్రారపు పార్వతమ్మ,కడగంచి అండాలు,దేశబోయిన లింగస్వామి, వీరమళ్ళ చంద్రమౌళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



**భూదాన్ పోచంపల్లి, జులై 04 (ప్రజాజ్యోతి)** కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల, పేదల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె, గ్రామీణ నిరసనలను అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కల గ్రామంలో సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి, కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాలని, ఎం.ఎస్.పి హామీలను అమలు చేసి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, ఉచిత వ్యవసాయ రుణాలు ఇచ్చి వ్యవసాయ పరికరాలకు రాయితీలు కల్పించి ఇవ్వాలని, ఉపాధి హామీని బలోపేతం చేసి రూ.2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేసినారు. జన భద్రత కోసం ఆహార భద్రత కల్పించాలని, ప్రతి ఒక్కరికి 10 కిలోల బియ్యం తోపాటు 14 రకాల నాణ్యమైన నిత్యావసర సరుకులు అందించాలని, ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలిచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని, భూమిలేని పేదలకు రెండు ఎకరాల ప్రభుత్వం ఇచ్చి సేద్యం చేసుకుంటున్నా రైతులకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు జిఎంపిఎస్ మండల అధ్యక్షులు నెల్లికంటి జంగయ్యతో పాటు బాబు కిష్టయ్య ఇంద్రమ్మ నవీన్ హర్షవర్ధన్ రెడ్డి సాయిలు జనార్దన్ రెడ్డి ఆచ్చయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాలను నిషేధించాలి



**చిట్యాల జూలై ప్4(ప్రజా జ్యోతి )బీ** వంద రోజుల ప్రణాళికలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై వినూత్నమైనటువంటి ర్యాలీ నిర్వహించారు.ప్లాస్టిక్ భూతం వేషాధారణ ధరించి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ మున్సిపాలిటీ పరిధిలోని షాపు యాజమానులకు,పట్టణ ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగేటటువంటి దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాల్గొని మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాల్ని పూర్తిగా నిషేధించినందున వ్యాపారధారులు గోనెసంచులు గాని 120 మైక్రాన్స్ కంటే ఎక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను గాని వాడవలనని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రవణ్ కుమార్,పుర ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ సొసైటీ భూములలో ఈత మొక్కలు నాటాలి.

– ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్



**మునగాల జులై 04 (ప్రజా జ్యోతి):–** మునగాల మండలం నేలమర్రి నరసింహ గూడెం గ్రామాలలో ఉన్న గౌడ సొసైటీ భూమిలలో వన మహోత్సవంలో భాగంగా ఈతముక్కలను నాటాలని దానికి కావాల్సిన స్థలాన్ని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పరిశీలించారు. ఎంపీడీవో సొసైటీ రైతులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం మొక్కలు నాటడం పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శైలజ, ఎక్సైజ్ శాఖ ఎస్సై రామకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు శేఖర్ ,రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు బ్రహ్మారెడ్డి, ఉదయ్ ,సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్లు కళ్యాణి ,సావిత్రి ,వసంత, ఆయా గ్రామాల సొసైటీ రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

ఏఈఓ మహేష్



**కోదాడ టౌన్,జూలై 4 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధిలోని రైతులందరు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని చిమిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మట్టపల్లి మహేష్ తెలిపారు. శుక్రవారం కూచిపూడి తండ లోని గ్రామ పంచాయతి లో తండ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవడం వలన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తో పాటు పీఎం కిసాన్, పంటలభీమా, సబ్సిడీ పథకాలు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం లో హాజీ నాయక్, లక్య నాయక్ మరియు తండ రైతులు పాల్గొన్నారు.

# యువజన సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్

**చిట్యాల జూలై04(ప్రజా జ్యోతి)బీ** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటు యువజన సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ పిలుపునివ్వగా మండలంలోని యువజన సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులను అఖిలపక్ష యువజన సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం నాడు తెల్లవారుజామున నుండే అఖిలపక్షం యువజన నాయకులను ఇంటి వద్ద నుండి తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగింది.అనంతరం యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ యువతకు మొదటి సంవత్సరంలోనే లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఉద్యోగుల గురించి అడిగితే అరెస్టుల పేరుతో బెదిరించడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదని ప్రభుత్వానికి విస్తరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష యువజన సంఘాల నాయకులు బిఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు తుమ్మల నాగరాజు



రెడ్డి, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, కార్యదర్శి వడ్డగాని మహేష్, జిట్టా రమేష్, అవిశెట్టి కిరణ్, సాయి కిరణ్, బూరుగు కృష్ణ,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**చిట్యాల జూలై 04(ప్రజా జ్యోతి)బీ** కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జక్కులి మచ్చ గిరి (22) గత కొద్దిరోజులుగా అప్పుడప్పుడు కడుపునొప్పి వస్తుండడంతో తాత్కాలికంగా మందులతో ఉపశమనం పొందేవాడు. అయితే శుక్రవారం ఉదయం కడుపునొప్పి రావడంతో ఆ నొప్పితోనే తన బావి వద్దకు పశువులను కట్టేసి రావడానికని వెళ్లాడు.అక్కడికి వెళ్ళగానే కడుపునొప్పి తీవ్రతరం కావడంతో నొప్పి భరించలేక పొలం వద్ద ఉన్న పురుగుల మందు తాగాడు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు ఎస్సై మామిడి రవికుమార్



తెలిపారు. మృతుని భార్య మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

# గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గత 6నెలల మెస్ చార్జీలు విడుదల చేయాలంటూ

**సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ ఎఫ్ ఐ ధర్నా**

**మిర్యాలగూడ, జూలై 04,(ప్రజాజ్యోతి):** గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గత ఆరు నెలలుగా బకాయిల ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలంటూ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన హాస్టల్ విద్యార్థులకు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గిరిజన కళాశాల హాస్టల్ విద్యార్థులకు గత డిసెంబర్ నుంచి ప్రస్తుత జూన్ వరకు మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయకుండా గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం మంచిది కాదన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు గిరిజన వసతి గృహాలలో వంద శాతం ఫలితాలు సాధించిన గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. గిరిజన హాస్టల్ వసతి గృహ అధికారులు గత ఆరు నెలలుగా బహిరంగ మార్కెట్లో వడ్డీలకు తీసుకొచ్చి, ఇంట్లో బంగారం సైతం బ్యాంకుల్లో తాకట్టు పెట్టి వసతి గృహాలు నడిపి చివరికి వారు రోడ్డ మీద పడే పరిస్థితి ఉందని అన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న గిరిజన హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలు విద్యార్థులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ వసతి గృహాలకు సొంత భావనాలు నిర్మించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హాస్టల్ లు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు 100శాతం




ఫలితాలు సాధించారని విద్యార్థులకు, హెచ్ డబ్ల్యు వో లకు మంత్రి సీతక్క శాలువా కప్పి స్వీట్ తినిపించి వారికి ఇవ్వవలసిన మెస్ చార్జీలు విడుదల చేయడం మరిచారనిఅన్నారు.తక్షణమే గిరిజన ఆశ్రమ గిరిజన హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బలమైన సమరశీల విద్యార్థి ఉద్యమాలనుచేపడతామనిహెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులకు బకాయిలు విడుదల చేయడం లేదు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందనిఅన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ యస్ కి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర సైదా నాయక్, డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్, వీరన్న, అంజి, రంగ, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మేళనానికి కదిలిన కాంగ్రెస్ దండు...!

**జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, జూలై 04,(ప్రజాజ్యోతి):** హైదరాబాదులో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకుల సమ్మేళనానికి శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున శ్రేణులు కదిలి వెళ్లారు. వందలాదిగా బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తల వాహనాలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, గోదాల జానకిరామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, క్రికెటర్ జానీ, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా కంది పెసర్లు గింజలు పంపిణీ కార్యక్రమం



**మునుగోడు: జూలై,4,( ప్రజా జ్యోతి) న్యూస్...** మునుగోడు మండలం కేంద్రంలో రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత మరియు పోషణ నిర్వహణ పథకం లో భాగంగా ప్రస్తుత వానా కాలానికి గాను కంది విత్తనాల చిరు సంచులను రైతులకు ఉచితముగా చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ దోటీ నారాయణ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. దోటి నారాయణ మాట్లాడుతూ రైతులు పప్పు ధాన్యాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్క రైతు వ్యవసాయ అధికారి సూచన మేరకు భూసారం పెంచే పంటలను మార్పిడి చేసుకొని లాభసాటి దిగుబడిని తెలుసుకోవాలని చెప్పుకొచ్చా ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్, మరియు మండల వ్యవసాయ అధికారి పద్మజ, టెక్నికల్ ఏవో మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధగోని నరసింహ, పి యాదగిరి, వహీద్, నిఖిల్, వెంకటేష్, మౌనిక, బి టి యం రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నారెడ్డి , హైమత్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం, జూలై 4, ప్రజా జ్యోతి



**కరెంట్ షాక్.. 7 పాడి గేదెల మృతి...** నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన నలుగురు రైతులకు చెందిన పాడి గేదెలు కరెంట్ షాక్తో మృతిచెందాయి. గ్రామానికి చెందిన నేలమర్రి శ్రీనుకు చెందినవి 2, శంకర్ 1, రామిరెడ్డి 3, తోడేటి శ్రీనుకు చెందిన ఒక గేదె మేతకు వెళ్లి కరెంట్ తీగలు తగిలి చనిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చనిపోయిన గేదెల సుమారు రూ.6 లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్

**మునగాల జులై 04 (ప్రజా జ్యోతి):-**రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు .ఏసమయానికి విధులకు హాజరయ్యి రోగులకు వైద్య సేవలు అందించాలని ఉద్యోగులకు తెలిపారు.ముఖ్యంగా ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు చేయాలి, ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సమయానికి అందించాలి, డయేరియా ను డి నివారించడానికి జింకు మాత్రలు,ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఇప్పించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆరోగ్య కార్యక్రమాలన్నింటిని ప్రజలకు అందించాలని కోరారు. అన్ని ప్రోగ్రామ్స్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో ఎక్కువగా మొక్కలు నాటించాలని తెలిపారు. రోగుల నుండి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ హెచ్ఓ జయా మనోహరీ, ఆరోగ్య కేంద్రం



వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ ,హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సునీత, ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్ ఏఎన్ఎం బి.పద్మ ఉన్నారు.

# సమ్మేళనానికి కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

**హాలియా,జులై4(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకుల సమ్మేళనానికి శుక్రవారం అనుముల మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విచ్చేయుచున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమ్మేళనానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి గ్రామ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్, షేక్ అన్వరుద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మార్కెట్ డైరెక్టర్ షేక్ గౌస్, నకిరేకంటి సైదులు మాదిగ,



నాగేంద్ర నాయక్, రామలింగయ్య, షకీల్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య పోరాటం తెలంగాణకే ఆదర్శం

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ**

**సంస్థాన్ నారాయణపురం,**

**జులై 04, (ప్రజాజ్యోతి) :** అమరుడు దొడ్డి కొమరయ్య పోరాటం తెలంగాణ ప్రజలకు ఆదర్శమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శుక్రవారం దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘనం నరసింహ కురుమ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన తొలి పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని తెలంగాణ ప్రజలంతా సాయిదులై నిజాం సర్కార్ ను, దొరలు, జాగీర్దారులు, భూస్వాములు, పటేల్, పట్వారిలపై ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు. ప్రజల తిరుగుబాటుతో నాడు తెలంగాణ ప్రాంతం విముక్తం అయిందన్నారు. దొడ్డి కొమరయ్య చూపిన తెగువ పోరాటం వల్లనే నేడు తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, తెలుగుదేశం, గీతా పనివారల సంఘం



నాయకులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, పందుల యాదగిరి, కాటేపల్లి వెంకటేశం గౌడ్, ఉప్పల గోపాల్, ఉప్పల నాగరాజు, చిలువేరు అంజయ్య, రేవనపల్లి గోపాల్, బోయ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## యోగా సింధూరం లో యోగా సాధకులు అందరూ పాల్గొనాలి



**నలగొండ జులై 4 (ప్రజా జ్యోతి)** యోగ సింధూర్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం సందర్భంగా లక్ష మందితో చేసినందుకుగాను ఈనెల 6న హైదరాబాద్ గచ్చిబౌలిలోని టీ హబ్ లో ఏర్పాటు చేసిన సభ పోస్టర్ను యోగ సింధూర రాష్ట్ర అధ్యక్షుడు కె.శివదుర్గా ప్రసాద్, యోగా సింధూర్ ఫౌండర్ డాక్టర్ యోగ నారాయణ సత్య సాయి నిత్య యోగ ధ్యాన కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు.. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో యోగ నిష్ణాతులను, సైనిక సంక్షేమ సంఘం కు మూడు లక్షల 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. కావున యోగ సాధకులు అందరూ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి రాముడుగు శ్రీధర్, యోగా గురుజి రాపోలు వెంకటేశ్వర్లు, యోగా ఇన్స్ట్రక్టర్ సింగం ప్రవీణ్, యోగా సాధకులు ఆలంపల్లి చంద్రశేఖర్, యాలాద్రి,చొకారపు వెంకన్న, రవికాంత్, రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, పోగుల రమేష్, కారింగు శ్రీనివాస్, భూషణ్, భార్గవి శ్రీనివాస్, నిరంజన్,రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి క్రయ విక్రయాలు చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

**-రెండు కేజీల మూడువందల యాభై గ్రాముల గంజాయి, రెండు సెల్ ఫోన్లు,రెండు బైకులు స్వాధీనం**

**హుజూర్ నగర్ జూలై 04 ( ప్రజా జ్యోతి)** గడిపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామ శివారులో నిషేధిత




గంజాయిని శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం రాయని గూడెం గ్రామ శివారులోని కల్వపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన గల డంపింగ్ యార్డ్ లో చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన గణపరపు శ్రీకాంత్, ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట గ్రామానికి చెందిన బొట్ల బాలకృష్ణ, హుజూర్నగర్ పట్టణానికి చెందిన షేక్ నజీర్, కొప్పుల శ్రీకాంత్ అని వ్యక్తులు గంజాయి క్రయ విక్రయాలు జరుపుతున్నారని సమాచారం మేరకు గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ సిబ్బంది తో కలిసి మాటు వేసి అట్టి వ్యక్తుల వద్దగల రెండు కేజీల 350 గ్రాముల గంజాయి క్రయ విక్రయాలు జరుపుతూ పట్టుబడ్డారు.పట్టుబడిన గంజాయి విలువ రూ 58,750/ వరకు ఉంటుందని, నిందితుల వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు రెండు బైకులను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్ట్ నందు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది చరమందరాజు ఎస్సై చాలకంటి నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ జిల్లా కోఆర్డినేటర్ గా గుండెబోయిన జానయ్య

**నియామకపత్రాన్ని అందజేసిన ఫోరం రాష్ట్ర చైర్మన్ టి.చిరంజీవులు**



**నల్గొండ జూలై 4 (ప్రజా జ్యోతి)**:బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా కమిటీని నియమిస్తూ ఫోరం రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు నియామకపత్రాన్ని విడుదల చేశారు. కమిటీలో జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా నేలపట్ల చంద్రశేఖర్ ను, కోఆర్డినేటర్లుగా తొమ్మిది మందిని నియమిస్తూ ఆయన నియామకపత్రాలను అందజేశారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ గా నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన గుండెబోయిన జానయ్య యాదవ్ ను నియమిస్తూ బి సి ఐ ఎఫ్ రాష్ట్ర చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు నియామక పత్రాన్ని అందజేశారు. గుండెబోయిన జానయ్య యాదవ్ నల్లగొండ జిల్లా కేంద్రంలో పలువిద్యాసంస్థలను నిర్వహిస్తూ విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ గా నియామకమైన గుండెబోయిన జానయ్య యాదవ్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో తనకు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ గా నియమించినందుకు బీసీల అస్తిత్వం, ఆత్మగౌరవం, రాజ్యాధికారం నినాదాలుగా స్థాపించిన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం లో పనిచేసే అవకాశం కల్పించినందుకు ఫోరం రాష్ట్ర చైర్మన్ టి.చిరంజీవులు కు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం లక్ష్యాలను సాధించేందుకు జిల్లా కమిటీతో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ గా నియమితులైన జానయ్య యాదవ్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 22 సంవత్సరాల జైలు, జరిమాన

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**మిర్యాలగూడ, జూలై 04,( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన అల్లం మహేష్ మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతి చేసి మోసం చేసిన కేసులోనిందితుడుకి నల్లగొండ రెండో అదనపు జిల్లా జడ్జి కమ్ ఎస్సీ, ఎస్టీ కోర్టు,అత్యాచారం, పోస్కో కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టులో సెక్షన్ 417,420 ఆఫ్ ఐపిసి అండ్ సెక్షన్ 3/4 ఆఫ్ పోస్కో చట్టం-2012 సెక్షన్ కింద .235(2) క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం నిందితునికి 22 సంవత్సరాల జైలు శిక్ష, జరిమాన విధించారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.ం2014 వ సంవత్సరంలో నిందితుడు వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన అల్లం మహేష్ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని గర్భవతి చేసి మోసం చేయడంతో బాధితురాలు పిర్యాదు మేరకు వాడపల్లి పోలీస్ స్టేషన్ లో జూన్ 10, 2014లో నిందితుని పై సెక్షన్ 417,420 ఐపిసి, అండ్ సెక్షన్ 3%ం%4 ఆఫ్ పోస్కోచట్టం- 2012. క్రింద కేసు నమోదు చేశారన్నారు. కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు సమర్పించగావాదోపవాదల అనంతరం శుక్రవారం నిందితునికి మొత్తం 22 సంవత్సరాలు జైలు, రూ.35000లు జరిమాన, బాధితురాలికి రూ.10లక్షలు(పది లక్షల రూపాయలు)పోక్సో చట్టం-2012 సెక్షన్ 3 ద్వారా పరిహారం త్వరితగతిన చెల్లింపును చేయాలని డిఎల్ఎస్ఎ ఆదేశించిందన్నారు. కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ ఎస్ఐ వీర రాఘవులు, సీఐలు ప్రకాశ్, మహేష్, నరసింహారెడ్డి, రవీందర్, మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పిపి వేముల రంజిత్ కుమార్, సిడిఓ యూనస్, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట టౌన్ జూలై,02(ప్రజాజ్యోతి):**సూర్యాపేట ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మోరపాక రాజు,ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి అశోక్ గౌడ్, సహాయ కార్యదర్శిగా తంగేళ్లపల్లి కృష్ణ, కోశాధికారిగా చిత్తలూరి సైదులు, ఆర్గనైజర్ గా గుగులోతు మల్సూర్, సభ్యులుగా తరాల శ్రావణ్, తాడూరి ఉపేందర్ గౌడ్, ధరావత్ రాము, పేరం నరేందర్, పోల నరేష్, ఎస్.కె నజీర్, ఏనుగ విజయ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి, అశోక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల బేబీ కేర్ హాస్పిటల్ సమీపంలోని రోహిత్ డయాగ్నస్టిక్ సెంటర్ అడ్డా ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.యూనియన్ సభ్యులందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.24 గంటల పాటు అందుబాటులో ఉండే తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ అంబులెన్స్ ఓనర్లు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో మాజీ సీఎం రోశయ్య జయంతి



**మిర్యాలగూడ, జూలై 04,( ప్రజాజ్యోతి) :-** మిర్యాలగూడపట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మాజీ సీఎం కె.రోశయ్య జయంతిని శుక్రవారం నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పాషా, జూనియర్ అసిస్టెంట్ ఫెరోజ్, మణి, క్రాంతి, చారి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓఎం.కళావతి, రేణుక తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపాలిటీలో రోశయ్య చిత్రపటానికి కమిషనర్ జి.శ్రీనివాస్, డిఇఇ బి.వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, ఎఇ నవీన్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, టిపిబిఓ చరణ్ తేజ, సుష్మా, దయాకర్ రెడ్డి, మెప్మా టిఎంసి పి.బక్కయ్య, సిఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్**



**మిర్యాలగూడ, జులై 04,(ప్రజాజ్యోతి):** వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్థంతి నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచితమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. పేదవాడికి ఉపాధి కోసం భూమి ఇవ్వాలని, దున్నేవాడికి భూమి ఇవ్వాలని అనేక పోరాటాలు చేశారని చెప్పారు. ఆయన చూపిన ఉద్యమం మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని బలమైన ఉద్యమాలు చేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రేమిడాల పరుశు రాములు, బావాండ్ల పాండు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు. బిసి భవన్ లో : పట్టణంలోని బీసీ భవన్లో దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు, జ్వాలా వెంకటేశ్వర్లు, కస్తూరి ప్రభాకర్, బంటు కవిత, కే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

సరైన పత్రాలు లేని 60 వాహనాలకు చలాన్లు,
32 వాహనాలను సీజ్
నల్గొండ వన్ టౌన్ సి ఐ ఏమిరెడ్డి రాజాశేఖర్ రెడ్డి

**నల్గొండ జులై 4(ప్రజా జ్యోతి )** జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆదేశానుసారం నల్గొండ డిఎస్పి కె శివరాం రెడ్డి సూచనల మేరకు, మిషన్ ట్రిబుల్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతూ అనేకమంది క్షతగాత్రులు అవుతున్నారని, రోడ్డు ప్రమాదాలు అరికట్టుటలో భాగంగా నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించి సరైన డాక్యుమెంట్స్ లేని, తాగి వాహనాలు నడుపుతున్న వారిని, అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వారిని పట్టుబడి చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే వానములు సీజ్ చేయడం జరిగింది.ఇక నుండి నల్గొండ జిల్లా లోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధులలో రెగ్యులర్గా వాహనాల తనిఖీలను నిర్వహిస్తామని, తాగి వాహనాన్ని నడిపితే ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని, అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనం ఇవ్వరాదని, కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలని,




వాహనానానికి సంబంధించిన అన్నీ పత్రాలను వాహనాలు నడిపే సమయంలో వెంట ఉంచుకోవాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని వారికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఇట్టి వాహనాల తనిఖీలో సరైన పత్రాలు లేని 60 వాహనాలకు చలాన్లు విధించడం, అదేవిధంగా 32 వాహనాలను సీజ్ చేయడం, తాగి వాహనాలు నడుపుతున్న ఎనిమిది వ్యక్తులపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదుచేయడం జరిగింది. ఇట్టి వాహనాల తనిఖీలో నల్గొండ వన్ టౌన్ సి ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఎస్సై లు సతీష్, సైదులు మరియు నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనా నిర్బంధాల పాలనా

బి ఆర్ ఎస్ యూత్ నాయకుడు సతీష్

**పాలక వీడు, జులై 4(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన తీసుకొస్తామని చెప్పి నిర్బంధాల పాలన చేస్తున్నారు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాదుకు వస్తున్న సందర్భంగా నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు అని, నిరుద్యోగుల జేఏసీ విద్యార్థుల పిలుపు మేరకు, నిరుద్యోగులకు మద్దతు గా హైదరాబాద్ వెళ్తున్నాము అని తెలుసుకొని, పాలకవీడు పోలీసులు ఉదయం ఐదు గంటలకు పోలీస్ వాళ్ళు మా ఇండ్లలోకి వచ్చి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత, ఇప్పటివరకు కనీసం



నిరుద్యోగుల సమస్యలను కూడా వినకుండా నిర్లక్ష్యం చేయడం చాలా దుర్మార్గం ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో హరి, మరియదాసు, శేఖర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

-జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు

**హుజూర్ నగర్ జులై 04 (ప్రజా జ్యోతి)** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేవరు అని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు అన్నారు. శుక్రవారం డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ, నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ సాధన కోసం హలో నిరుద్యోగి – ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ గురువారం అర్ధరాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మునుముందు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొబ్బి రాము,




డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు రామాల అనిల్,కమిటీ సభ్యులు నక్కిన బోయిన శంకర్, , సాయి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ చొరవతో రూ 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు

నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్



**పాలక వీడు,జులై 4(ప్రజా జ్యోతి):** వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేదరాలి పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2.5 లక్షలు ఎల్ఓసి మంజూరీ చేయించి ఔదార్యం చూపారు. పాలకవీడు మండలం సజ్జాపురం గ్రామానికి చెందిన బొరిగొర్ల మల్లమ్మ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చేతిలో ఉన్న చివరి రూపాయి వరకు ఖర్చు కాగా ప్రభుత్వ నుండి ఆర్థిక సహకారం అందించాలని మల్లమ్మ బంధువులు పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్ ను ఆశ్రయించారు. దీంతో బుజ్జి మోతిలాల్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య చికిత్సల నిమిత్తం రూ 2.5 లక్షలు మంజూరి చేయించారు. మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ శుక్రవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలు మల్లమ్మ కు మంజూరైన రూ 2.5 లక్షల ఎల్ వో సి ని అందజేసి అండగా ఉంటానని ధైర్యం కోల్పోవద్దని బాధితురాలు కి భరోసా కల్పించారు. మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, శంకర్, శేఖర్ తదితరులున్నారు.

## స్టాప్ డయేరియా క్యాంప్ ను నిర్వహిస్తున్నారు

రామన్నపేట

**జూలై 4 ప్రజా జ్యోతి** అంగన్వాడి ,ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలకు వెళ్లి జి . గోపాల్ ఎం పీ హెచ్ ఈ ఓ మాట్లాడుతూ



వెక్టర్ బోర్న్ వ్యాధి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్టాప్ డయేరియా క్యాంపును నిర్వహిస్తు. ఈనెల 31 వ రోజు వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 0–5 సంవత్సరాల పిల్లలు దస్తులతో వాంతులతో అనారోగ్య పాలు కాకూడదని పిల్లలు ఉన్న ఇంట్లో 2 ఓఆర్ఎస్ పాకెట్స్ జింక్ టాబ్లెట్స్ పంచుకుంటూ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు హ్యాండ్ వాష్ గురించి ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేయు విధానం వాడే విధానం గురించి (వెక్టర్ బోర్న్) వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి నివారణ చర్యలు దోమ పుట్టొద్దు దోమ కుట్టొద్దు నీటి నిల్వలు ఉండకూడదని ఫ్రైడే ను డ్రై డే గ పాటించాలి అని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సాదియా (ఎం పి హెచ్ ఎ), ఎల్ జానకి ఆశ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తాం

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్ రెడ్డి



**హుజూర్ నగర్ జూలై 04 (ప్రజా జ్యోతి)** తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తాం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఎం పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరుడైన రోజు అమరత్వానికి 79 ఏళ్లు నిండుతున్న తెలంగాణ సాయిధ పోరాట స్ఫూర్తి నేటికీ రగులుతానే ఉంది 1946 నుండి 1951 వరకు జరిగిన సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు 30 లక్షల ఎకరాల భూమి పంచి తెలంగాణ పల్లెల నుండి దొరలను నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర కమ్యూనిస్టులదనీ సాయుధ పోరాటంలో నిజాం రజాకర్ సైన్యాలకు పటేల్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడి 4,000 మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి దున్నేవాడికే భూమి, ప్రజలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందని అలాంటి త్యాగాల చరిత్రను ఇప్పుడున్న బిజెపి నాయకులు తెలంగాణ పోరాటం ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు మధ్య గొడవగా చిత్రీకరిస్తున్నారని, తెలంగాణ ప్రజల పోరాట వరసత్వాన్ని అపహస్యం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా విద్యా వైద్యం ఉద్యోగం కనీస వేతనాలపై పోరాడాలని జులై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను,తురక వీరయ్య,చిన్నం వీరమల్లు, జిఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు పాశం వీరబాబు, పంగా వెంకటి, ఇంటి తిరపయ్య, డి వై ఎఫ్ ఐ పట్టణ కమిటీ సభ్యులు రామాల అనిల్, గొబ్బి అబ్రహం, శిల్పా శ్రీను తదితరులు.

# విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్న ఆల్ఫా

స్కూల్ ముందు పిల్లల తల్లిదండ్రులు ధర్నా

నిబంధన మేరకే నడుచుకుంటున్న...

92లక్షల రూపాయలు ఫీజు బకాయి ఉంది.




**నల్గొండ జులై 4 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా కేంద్రం లోని ఆల్ఫా పబ్లిక్ స్కూల్ లో బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద బుక్స్ కూడా ఇవ్వకుండా దళిత విగ్రహాలను వేరుగా కూర్చోబెడుతున్నది అని పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహానికి లోనయ్యారు. పిల్లలను చులకనగా చూస్తూ వారిని వేరు గదుల్లో కూర్చోబెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు కె వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. నల్గొండ కేంద్రంలో శుక్రవారం ఆయన ఆల్ఫా స్కూల్ ముందు పేరెంట్స్ తో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. నల్లగొండలో ఫెస్టివల్ స్కీం కింద సుమారు 162 మంది విద్యార్థులు 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు గడిచిన మూడు సంవత్సరాలలో ఎంపిక అయ్యారు. అకస్మాత్తుగా జిల్లా కేంద్రంలోఅవమానవీయ సంఘటన చోటు చేసుకుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిరుపేదల కుటుంబాలకు చెందిన అక్షరాస్యత లేని పిల్లలు కార్పొరేట్ స్థాయిలో విద్యను చదువుకునే విధంగా ఎస్సి,ఎస్టి విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యా అందేలా బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద అవకాశం కల్పించారు. అలాగే ఈ సీట్లు కూడా డ్రా పద్ధతిలో తీసి విద్యార్థులను ఎంపిక ప్రక్రియ చేపడుతారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సంబంధించిన స్కూలు ఎంపిక ప్రక్రియంగానే ఒకే విధంగా బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పనిచేస్తుంటే ఆల్ఫా స్కూల్ యజమన్యం మాత్రం ఆ జీవోలను అన్నిటిని తుంగలో తొక్కి పిల్లల పట్ల వివక్ష చుపుతున్నారు. ఎస్సి, ఎస్టి విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్న వారికి ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు అలాగే యూనిఫాం, షూస్,నోటు పుస్తకాలు ఇవ్వాలి కానీ ఈ ఏడాది ఇంక ఏమి ఇవ్వలేదు అని సమాచారం.అలాగే వీరికి అక్కడ ఆ పాఠశాల వారు ప్రత్యేకంగా ఐఐటి తరగతులకు వీరిని అనుమతి ఇవ్వకుండా తరగతులు కూడా రోజు వారీగా కాకుండా వేరు వేరుగా చెప్తున్నారు అని తల్లితండ్రుల ఆరోపిస్తూ పుస్తకాలు కావాలి అంటే అత్యధిక ఫీజులు అడుగుతున్నారు అని తల్లితండ్రుల వారి పిల్లలతో పాఠశాల ముందు ధర్నా నిర్వహిస్తున్నారు.ఇదే విషయమై అక్కడికి స్థానిక పోలీసులు వచ్చి సర్ది చెప్పిన తల్లితండ్రుల విద్యార్థులు కలెక్టర్ వచ్చి మా సమస్య పరిష్కారం చేయాలని మండుటెండలో నిరసన చేస్తున్నారు.కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. డిడి శశికళ నీ షెడ్యూల్ కులాల వారిని కాల్ లో సంప్రదించగా ఆమె అందుబాటులోకి రాలేదు. నన్ను బ్లాక్మెయిల్ చేస్తున్నారు:ఓ ాధిని నర్శిహ్మ ఆల్ఫా స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ మా ఆల్ఫా పాఠశాలలో గడిచిన 3సంవత్సరాలుగా ఈ స్కీం క్రింద సుమారు 162 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.మాకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు 93లక్షల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి.అయిన విద్యార్థులకు జీవోలో అలాగే స్కీం లో అందించాల్సిన అన్ని మౌలిక వసతుల కల్పన మేము అందిస్తున్నాం అని ఆయన తెలిపారు.అలాగే యూనిఫాం,షూస్,పుస్తకాలకు ఆర్డర్ పెట్టము అని అవి కూడా త్వరలో అందిస్తాం అన్నారు.మేము ఐఐటి ఫౌండేషన్ కోర్సును ప్రత్యేకంగా ఫీజు చెల్లించిన వారికి అందిస్తున్నాం అని అది వారికి లేదు అని తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కీం లో సీట్లు సాధించిన విద్యార్థుల తల్లితండ్రుల కొందరు మాకు ఫ్రీగా బస్ సౌకర్యం కల్పించాలని అలాగే ఐఐటి తరగతులు చెప్పాలని లేకపోతే మీ పాఠశాల పేరును చెడుగా ప్రచారం చేస్తామని బ్లాక్మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఫోటో రైటాప్: 1.పాఠశాల. 2.ధర్నా చేస్తున్న తల్లి తండ్రులు.

## ఉడతల పల్లి గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్



**చండూరు జూలై 4 (ప్రజా జ్యోతి)**ఉడతలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే 2025 లో భాగంగా గ్రామంలోని వివిధ ఇన్స్టిట్యూషన్, ఇంకుడుగుంత లు, మరియు స్వచ్ భారత్ మిషన్ లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లు ప్రజలకు మరుగుదొడ్లు వాడే విధానము పై అవగాహనా కల్పించారు, చెత్త సేకరణ, చెత్తను వేరు చేసే విధానము, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే పరిశీలకులు అశోక్ రెడ్డి, స్వచ్ భారత్ మిషన్ కోర్డినేటర్ నల్లగొండ మొయినుద్దీన్,శ్రీ బి. యాదగిరి ఎంపీడీవో చండూరు, శ్రీ మాధవరెడ్డి ఎం పి ఓ చండూరు,గ్రామ ప్రత్యేక అధికారి శ్రీ వి. నర్సింహా పంచాయితీ కార్యదర్శి, గ్రామ స్థాయి అధికారులు పాల్గొనటం జరిగింది.

## మొక్కలునాటి వాటిని పరిరక్షించాలి

-మొక్కలు నాటుతున్న కెనరా బ్యాక్ మేనేజర్, ఆఫీసర్



**హుజూర్‌నగర్ జూలై 04 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కెనరా బ్యాంక్ మేనేజర్ బాలాజీ, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా హుజూర్ నగర్‌లో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటి వాటిని సంరక్షించినప్పుడే అవి చెట్లుగా మారి పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని అన్నారు. చెట్ల పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.కార్యక్రమంలో ఆఫీసర్ రామ్‌లాల్, క్యాషియర్ రామ్మోహన్, బ్యాంక్, మున్సిపల్ సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి





**కోదాడ టౌన్, జూలై 4( ప్రజా జ్యోతి ):**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాది గారి పిలుపుమేరకు స్థానిక కోదాడ పట్టణంలో ఈరోజు 04-07-2025 నాడు ఎం ఆర్ .పి.ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల కోదాడ మండల సమావేశం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిది ఏపూరి రాజు మాదిగలు విశిష్ట అతిదులుగా, డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఇన్ఛార్జ , ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, యలమర్తి రాము మాదిగ ఏపూరి సత్యరాజు మాదిగలు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి కోదాడ మండల ఇన్చార్జి కొత్తపల్లి అంజయ్య మాదిగ వహించారు జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మన జాతి తో పాటు 30 సం గా మన జాతి ఉద్యమానికి సహకరించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులను అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో జరుపుకోవాలని తెలుపుతూ, ఎమ్మార్పీస్ ఉద్యమాన్ని సంస్థాగతంగా బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు అనంతరం నూతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, మండల కమిటీలను ఎన్నిక చేయడం జరిగినది ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ, అధ్యక్షులు, పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ అధికార ప్రతినిధి , దుడ్డెల గోపి మాదిగ, ఉపాధ్యక్షులు సూరేపల్లి వంశీ, మేళ్లచెర్వు లక్ష్మయ్య, మేరిగ శ్రీను ప్రధాన కార్యదర్శి, పాముల శ్రీను కార్యదర్శి, అన్నపాక శ్రవణ్ కుమార్ ఎం ఎస్ పి మండల కమిటీ అధ్యక్షులు, చింత్రియాల సురేంద్రబాబు,అధికార ప్రతినిధి, ఎం ఎస్ ఎఫ్ మండల కమిటీ కన్వీనర్, సోమపంగు గోపి కో, కన్వీనర్, పాముల రాజేష్ లను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య జయంతి



**నల్గొండ జులై 4 (ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాప్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కొనిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, మారగోని నవీన్ గౌడ్, అల్లి సుభాష్ యాదవ్, కత్తుల కోటి, వజ్జ రమేష్ యాదవ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పాదం అనిల్, వెంకన్న గౌడ్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక అంజయ్య, సూరెడ్డి సరస్వతి, పెరిక హరిప్రసాద్, చింతపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం “రాజకీయ కంటితుడుపు కోసమే

**పార్టీ విఫలమైన వాగ్దానాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నం**

**బీజేపీ ముఖ్య ప్రతినిధి, తెలంగాణ మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వీ సుభాష్**

**హైదరాబాద్ :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం “రాజకీయ కంటితుడుపు” మరియు “పార్టీ విఫలమైన వాగ్దానాలను కప్పిపుచ్చడానికి చేసిన తీరని ప్రయత్నం” అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ యూనిట్ అభివర్ణించింది. ఖర్గే రాష్ట్ర పర్యటన వల్ల గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన “ఆరు హామీల” అమలు కోసం వారు ఇంకా ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజలకు ఖర్గే పర్యటన ఎటువంటి ప్రబావాన్ని కలిగించలేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వీ సుభాష్ అన్నారు.“కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలకు పైగా అయ్యింది, అయినప్పటికీ దాని ప్రధాన వాగ్దానాలలో ఒక్కటి కూడా నెరవేరలేదు. సోనియా మరియు రాహుల్ గాంధీ వంశపారంపర్యులు ప్రజలను తప్పుదారి పట్టించారు, ఇప్పుడు వారికి మరింత చెత్త వాక్చాతుర్యం అందిస్తున్నారు” అని సుభాష్ అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఖర్గే విశ్వసనీయతను ఆయన మరింతగా ఎగతాళి చేశారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య జరుగుతున్న నాయకత్వ పోరులో జోక్యం చేసుకునే అధికారం తనకు లేదని కాంగ్రెస్ చీఫ్ స్వయంగా అంగీకరించడాన్ని ఆయన ఎత్తి చూపారు. “ఖర్గే తన సొంత రాష్ట్రంలోని సమస్యలపై మాట్లాడలేనని చెప్పినప్పుడు, తెలంగాణ సమస్యలను పరిష్కరించడానికి ఆయనకు ఏ అధికారం ఉంది? ఇది ఆయన నిజమైన నియంత్రణ లేని వ్యక్తి అని నిర్ధారిస్తుంది” అని ఆయన అన్నారు.స్థానిక స్థాయిలో ఫలితాలను ఇవ్వకుండా ఇలాంటి సందర్శనలు చేయడం ద్వారా కాంగ్రెస్ “జుమ్లాలు మరియు టోకెనిజం”లకు పాల్పడుతోందని సుభాష్ ఆరోపించారు. “ఈ సందర్శన స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ప్రజా సంబంధాల స్టంట్ తప్ప మరొకటి కాదు. ప్రజలు నాటకీయతను అర్థం చేసుకోవాలి మరియు నెరవేర్చని వాగ్దానాల గురించి ఖర్గేను ప్రశ్నించాలని సుభాష్ రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు.రాష్ట్రాల అంతటా కాంగ్రెస్ ప్రభుత్వాల పట్ల పెరుగుతున్న ప్రజా నిరాశను ఎత్తిచూపుతూ, హిమాచల్ ప్రదేశ్ మరియు కర్ణాటకలో కూడా దుష్పరిపాలన పార్టీ ముఖ్య లక్షణంగా మారిందని సుభాష్ అన్నారు. “కాంగ్రెస్ ఎంతకాలం తన కాళ్ళను లాగగలదని అనుకుంటుంది?

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

**నూతన బాధ్యతలు చేపట్టిన కోరుట్ల ఎస్సై-1 చిరంజీవి**

**కోరుట్ల :** శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రశాంతమైన కోరుట్ల గా తీర్చిదిద్దుతానని నూతన బాధ్యతలు చేపట్టిన కోరుట్ల ఎస్సై-1 చిరంజీవి పేర్కొన్నారు.కోరుట్ల ఎస్సై గా బాధ్యత నిర్వహించిన శ్రీకాంత్ ఇటీవల ఇతర పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో చిరంజీవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించబోమన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించిన ప్రతి వ్యక్తికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని,ప్రజలకు ఎటువంటి ఫిర్యాదు చేయడానికైనా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. విధి నిర్వహణలో తనదైన శైలిలో విధులు నిర్వహిస్తామన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ విధి నిర్వహణలో తమకు సహకరించాలని ఎస్సై కోరారు.శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.మండలంలో ఎవరైనా ఆసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి నియంత్రించడంలో అందరి సహకారం కావాలన్నారు. ఎవరు ఏ సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ప్రజలు దానికి సహకరించాలన్నారు. సమిష్టిగా విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలు అందిద్దామని ఎస్సై చిరంజీవి సిబ్బందికి సూచించారు.

## విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా లేకపోతే చర్యలే

**జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం**

**మెట్ పల్లి :** ప్రస్తుత వర్షా కాలంలో బ్రేక్ డౌన్, విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో స్పందించి పునరుద్ధరించక పోతే కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ సుదర్శనం అన్నారు. మెట్ పల్లి లో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు పౌర సేవా

## సంక్షేమ వసతి గృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**నిడమానూరు, జులై 4 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ శుక్రవారం నిడమనూరు మండలం కేంద్ర శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, బిసి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిడమనూరు మండల కేంద్ర శివారులోని తిరుమలగిరి (సాగర్) మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ , బిసి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆయన సందర్శించి అక్కడ పరిస్థితులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆయా పాఠశాలల్లో అవసరమైన అదనపు బ్లాకులు, విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు, డ్యూయల్ డేస్కులు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మంచాలు,తదితర అవసరాలను అడిగి వివరాలు సేకరించారు. తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ లు కావాలని, అదనంగా టాయిలెట్ బ్లాకులు కావాలని, డార్మెటరీ కావాలని ,కాంపౌండ్ వాల్, బాత్రూంలు, సోలార్ ఫెన్సింగ్, డ్యూయల్ డెస్కులు, రెసిడెన్షియల్ బ్లాక్లులు, మంచాలు కావాలని అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ ఆయా కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్స్ అడిగి తెలుసుకున్నారు తెలియజేశారు.అనంతరం పాఠశాలల్లో పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.వారి వెంట తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఆర్ ఐ సందీప్,రాజిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కాట్నం రాజశేఖర్,వెంకట్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.